రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద మాట్లాడుతున్న స్వామిజీ

భగవంతుని సంకల్పం నెరవేర్చిన పుణ్యక్షేత్రం

- **కాశీ జగద్గురు జ్ఞాన సింహాసనాధీశ్వర చంద్రశేఖర శివాచార్య మహాస్వామిజీ**

మూసాపేట, నవంబర్ 19 : ఆదిపురుషుడైన భగవం తడి సంకల్పం నెరవేర్చిన మహాపుణ్యక్షేత్రం రామలింగేశ్వరస్వామి సన్నిధి అని కాశి 1008 జగద్గురు జ్ఞాన సింహాసనా ధ్వీశ్వర డాక్టర్ చంద్రశేఖర శివ చార్య మహాస్వామిజీ అన్నారు. మంగళవారం మూసాపేట మండల కేంద్రంలో ఉన్న రామస్వామికొండను ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల విన్నపం మేరకు మహాస్వామిజీ సందర్శిం చగా నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. కొండపై నుంచి మెట్ల మార్గంలో స్వామిజీని పల్లకీ సేవలో తీసు కెళ్లారు. ఈ సందర్భంగా స్వామిజీ రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం రామలిం గేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ భక్తి ఉంటే ఆ భగవంతుడు మీ వెంటే ఉంటాడని చెప్పారు. శ్రీముడి జీవితంలో లింగాల ప్రతిష్టలు ఎన్నో ఉన్నాయి. కానీ ఆ శ్రీరాముడి సంకల్పం నేరవేర్చిన మహా పుణ్య క్షేత్రం ఈ రామస్వామి కొండపై ప్రతిష్ఠించిన రామలింగేశ్వరస్వామి అని స్వామిజీ కొనియాడారు.

మాజీ మంత్రి ఘన నివాళి

లక్ష్మమ్మకు నివాళులర్పిస్తున శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, నవంబర్ 19 : మండలంలోని రామచంద్రాపురం బీఆర్ఎస్ సీనియర్ నేత తిరుపతయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివా స్‌గౌడ్ లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం తిరుపతయ్యను ఓదార్చారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయాల సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు మల్లు నరసింహ ర్డెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు అల్లావుద్దీన్, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

అంబులెన్స్ వచ్చేసింది..

నమస్తే ఎఫెక్ట్

నవా బ్‌పేట, నవంబర్ 19 : నవా బ్‌పేట మండలానికి మంగళవారం ఎట్టకేలకు 108 అంబులెన్స్ వాహనం వచ్చేసింది. 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో అంబులెన్స్‌కు సుస్తీ.. పేరున ప్రచురిత మైన కథనానికి సంబంధిత ఉన్న తాధికారులు స్పందించారు. రిపేర్ పేరుతో వాహనాన్ని నెలల తరబడి ఎందుకు కార్ఖానాలో పెట్టాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశం చడంతో సంబంధిత అధికారులు.. వివరణ అంద జేసిన వెంటనే నవాబ్‌పేటకు 108 వాహనాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం నుంచి వాహనం అందుబాటులోకి రావడంతో మండలవాసులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో వాహనం నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటామని 108 ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కె.రవి తెలిపారు. గతంలో తమ సిబ్బంది సమాచారం లోపం కారణంగానే వాహనం నిలిచిపోవాల్సి వచ్చిందన్నారు.

నవాబ్‌పేటకు చేరుకున్న 108

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మితేనే బోనస్

మూసాపేట, నవంబర్ 19 : ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రంలో అమ్మితేనే ప్రభుత్వం బోనస్ ఇస్తుందని డీఏవో వెంకటేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని పోల్కంపల్లిలో రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమంలో డీఏవో వెంకటేశ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యం తెచ్చి అమ్మాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE I- ADDL. JUNIOR CIVIL JUDGE AT MAHABUBNAGAR
O.S. NO 434 of 2024
Between:
Harian Mashamma and another
AND ... Plaintiffs
1. The Tahsildar,Chinna Chinthakunta
2. To whom so ever it may concern
... Defendants
NOTICE
To
To whom so ever it may concern
Take Notice that the above suit O.S No. 434/ 2024 filed by the plaintiff to declare the plaintiffs i.e., Harijan Mashamma & Kandukuri Venkatamma as class-II legal heirs of the Ligadi Sayappa @ Harijan Chinna Sayanna S/o Laxmanna, R/o Fareedpur Village, Chinna Chinthakunta Mandal, Mahabubnagar Dist., who died on 10-09-2004, and it is posted on 04-12-2024 for appearence of anybody in interest with regard to declare the plaintiff as legal heir of deceased Ligadi Sayappa @ Harijan Chinna Sayanna, either in person or through an advocate, in case failed to appear before this Hon'ble Court on 04-12-2024 at 10-30 A.M, the petition will be decided on merits.
"By order of the Hon'ble Court"
K. GOPAL Advocate
R/o H.No.1-5-150/14/B, Boyapallygate, Mahabubnagar. Cell No.9440587545

నేడు చలో లగచర్ల

- **జీవీఎస్ రాష్ట్ర నాయకులు రమేశ్‌నాయక్, రవీందర్‌నాయక్ పిలుపు**

మహ బూబ్‌నగర్, నవంబర్ 19 : నేడు గిరిజన విద్యార్థి సేవా సంఘం ఆధ్వర్యంలో చలో లగ చర్ల కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు వడ్త్యావత్ రమేశ్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం చలో లగ చర్ల కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బంజారా బిడ్డలు , విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రొటిబండతండా, పులిచర్లతండా, గడ్డమీదితండా, ఈదులకుంటతండా, మైసమ్మగడ్డ తండా, లగ చర్ల, దుద్యాల, పోలేపల్లి, హకీంపేట్ రైతులకు అండగా ఆర్టికల్-19 ద్వారా రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంజీవ్ నాయక్, నరేశ్‌నాయక్, బాలకోటి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

మాదక ద్రవ్యాలు లేని జిల్లాగా మార్చాలి

- **నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

నారాయణపేట టౌన్, నవంబర్ 19 : జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పకడ్బం దీగా అమలు చేసి మాదక ద్రవ్యాలు లేని జిల్లాగా మార్చాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్‌గౌత మ్‌తో కలిసి మాదకద్రవ్యాల నిషేధంపై సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా వ్యవసాయశాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసు కోవాలన్నారు. కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమి టీలను ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన కల్పించాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేయాలన్నారు. డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ 3 డ్రగ్స్ కేసులు నమోదు కాగా ఒకటి మద్దూర్‌లో, రెండు ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కార్మికులపై నమోదు అయ్యాయని తెలిపారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో నిర్వహించే ప్రజాపాలన కళాయాత్ర వాహనాన్ని కలెక్టర్ సిక్తాపట్నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలం, ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, ఏవో జయసుధ, డీఎం హెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, డీపీఆర్‌వో రషీద్, ఎస్ఈ కార్పొ రేషన్ ఈడీ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటలో మల్టీపర్పస్ వర్కర్లను సన్మానిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

జిల్లాలో ప్రతి ఇంటికీ మరుగు దొడ్లు నిర్మిం చకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. అంతర్జాతీయ మరుగు దొడ్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో డీడబ్ల్యూఎంఎస్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మల్టీపర్పస్ వర్కర్లు గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం మల్టీపర్పస్ వర్కర్లు భారతమ్మ, మణెమ్మ, సిద్దిరాములు, కనకప్పలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

జడ్చర్లలో సర్వేపై సమీక్షిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

సర్వేపై కలెక్టర్ సమీక్ష

జడ్చర్ల, నవంబర్ 19 : జడ్చర్ల మున్సిపాలి టీలో నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేపై మంగళవారం కలెక్టర్ విజయేంద్ర బోయి జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో జడ్చర్లకు సంబంధించి 12మంది సూపర్ వైజర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి వెళ్లి ప్రతి కుటుంబాన్ని కలిసి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. వివరాలు సేకరించే సమయంలో కోడ్ కరెక్టుగా వేయాలని ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలన్నారు. మరో రెండు రోజుల్లో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేను త్వరగా పూర్తి చేసి సర్వే వివరాలను డేటాఎంట్రీ చేయాలని అందుచేత సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావే శంలో తాసీల్దార్ బ్రహ్మంగౌడ్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

కరాటే విద్యార్థులకు సన్మానం

మహబూ బ్‌నగర్ అర్బన్, నవంబర్ 19 : జిల్లా కేంద్రంలోని మైదానంలో ఇటీవల అంతర్‌రాష్ట్ర ఓపెన్ కరాటే చాంపిన్‌షిఫ్ పోటీలో అండర్-12 కటాస్ విభాగంలో జహక్ ఉల్లక్, మహ్మద్ షారోజ్ బంగారు పతకాలు సాధించారు. వీరిని మంగళవారం చైతన్య పాఠశాల కరస్పాం డెంట్ వెంక టేశ్వర్, ప్రిన్స్‌పాల్ నటరాజ్ గౌడ్, ఉపాధ్యా యులు సన్మానించారు.

అండర్ పాస్ నిర్మించాలి

దేవరకద్ర, నవంబర్ 19 : మండల కేంద్రంలో ఆర్ అండ్‌బీ నిర్మాణ పనులు పూర్తికావడంతో అప్పటి నుంచి రైల్వే అధికారులు రైల్వే గేట్‌ను మూసి వేశారు. దీంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేప థ్యంలో మంగళవారం దేవరకద్ర రైల్వేస్టేషన్‌కు వచ్చిన డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేశ్ వైష్ణవ్‌ను కలిసి అండర్‌పాస్‌ను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అంద జేసిన వారిలో కొండ గోవర్ధన్ రెడ్డి, కొండ అంజన్‌కుమార్‌రెడ్డి, సయ్యద్ ఫారుఖ్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న సర్వే

నవాబ్‌పేట, నవంబర్19 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక సర్వే మండలంలోని అన్ని గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతున్నది. మంగళవారం నాటికి మండలంలో 11,595 ఇండ్ల సర్వే పూర్తి చేయడం జరి గిందని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. మరో రెండు రోజుల్లో సర్వే పూర్తి చేసి, సర్వే ఫారాల ఆన్ లైన్ ప్రక్రియ ప్రారం భిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్ డీటీ గాయత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

మరికల్, నవంబర్ 19 : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం మండలకేంద్రంలో చోటుచేసుకున్నది. ఏఎస్సై కథనం ప్రకారం నారాయణపేట పట్టణానికి చెందిన వెంకటేశ్(36) గత మూడు రోజుల కిందట మద్వార్ గ్రామంలో బావమర్ది నూతన గృహ ప్రవేశం ఉందని గొర్రెల దగ్గర నుండి వచ్చాడు. అయితే గృహప్రవేశానికి హాజరు కాలేదని, మూడు రోజుల నుంచి ఎక్కడున్నాడో తెలియదని, మంగళవారం ఉదయం మద్వార్ రోడ్డు పక్కన అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని గుర్తించారు. బాటసారులు వ్యక్తి మృతిచెందిన విషయం పోలీసులకు సమాచారం ఇవ్వగా మద్వార్ గ్రామస్తులు గుర్తుపట్టి వెంకటేశ్‌గా గుర్తించారని తెలిపారు. ఈ ఘటనపై మృతిడి తల్లి సౌభాగ్యలక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెల్లడించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట ప్రభుత్వ దవా ఖానకు తరలించారు.

కారు ఢీకొని వ్యక్తి ..

బాలానగర్ (రా జాపూర్), నవంబర్ 19 : జాతీయ రహదారిపై రాజాపూర్ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. మండలంలోని మల్లెపల్లి గ్రామం, సోమ్లాతండాకు చెందిన హీర్యానాయక్ (49) ఉదయం 11:30 గంటల ప్రాంతంలో ఓ ఎద్దును తోలుకుని రోడ్డు దాటుతుండగా హైదరా బాద్ వైపు వెళ్తున్న కారు ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో హీర్యానాయక్ అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం మృతుని కుమారుడు కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు. జడ్చర్ల దవాఖానలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పత్తి ట్రాక్టర్ బోల్తా

మక్తల్, నవంబర్ 19 : పత్తిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన మంగళవారం ఉదయం మక్తల్ మండలం ఉప్పరపల్లి గ్రామ స్టేజీ సమీపంలో చోటు చేసు కున్నది. వివరాలలోకి వెళ్తే మక్తల్ నియోజకవర్గం ఉట్కూరు మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన రైతు ముసులపోల లక్ష్మణ్ తన పత్తి ట్రాక్టర్ లోడ్ చేసి కర్ణాటక రాష్ట్రం రాయచూర్‌కు తీసుకు వెళ్తుండగా మంగళవారం ఉదయం మక్తల్ మండలం ఉప్పరపల్లి స్టేజీ సమీపంలోకి రాగా ట్రాక్టర్ స్టీరింగ్ అదు పుతప్పడంతో ట్రాక్టర్ బోల్తా పడిందని స్థాని కులు తెలిపారు. పత్తి ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేవని ట్రాక్టర్ రోడ్డుకు అడ్డంగా పడడం వల్ల కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయిందని పేర్కొన్నారు.

కోర్టుకు హాజరైన తెలంగాణ ఉద్యమకారులు

మహ బూబ్‌నగర్, నవంబర్ 19 : తెలంగాణ రాష్ట్రం కోసం సాగిన ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులు మంగళవారం కోర్టుకు హాజరయ్యారు. మహబూ బ్‌నగర్ జిల్లా కోర్టులో ఆంధ్ర పాలకుల ప్రోద్బలంతో పోలీసులు 2011 అక్రమంగా 28 మంది ఉద్యోగులపై కేసులు వేసినట్లు ఉద్యమకారులు తెలిపారు. 2022లో చార్జిషీట్ వేయడంతో నేడు 28మందిలో కోర్టుకు 17మంది హాజరయ్యారు. ఉద్యమకారుల కేసును న్యాయవాది వినో ద్‌కుమార్ కోర్టులో వాదించగా ఈ కేసును డిసెంబర్ 18కు వేయిదా వేశారు. కోర్టుకు హాజరైన వారిలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రనాయక్, ఉద్యోగులు చంద్రకళ, శివ లీల, శివరత్నమ్మ, పుష్పావతి, విశ్రాంత ఉద్యోగులు చంద్రకాం త్‌రెడ్డి, రాములు, బాలరాజు, లక్ష్మయ్య, డేవిడ్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ కోర్టుకు హాజరైన తెలంగాణ ఉద్యమకారులు

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

భర్తను కాపాడాలని కోరుతున్న భార్య మహాదేవి

మాగనూరు, నవంబర్ 19 : మండలంలోని తాళంకేరి గ్రామానికి చెందిన ఉప్పరి రఘు, మహాదేవి భార్యాభర్తలు వీరిది చాలా పేద కుటుంబం కాగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే రఘు కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ నేప థ్యంలో కుడికాలు మొత్తం వాపు వచ్చి రక్తం గడ్డకట్టడంతో ఇన్ఫెక్షన్ అయింది. ఆయన్ను మహబూ బ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ దవా ఖానలో చేర్చగా ఈయనకు అరు దైన వ్యాధి ఉందని, ఇది వేలల్లో ఒకరి వస్తుందని, దీనిని నయం చేసేందుకు ఆపరేషన్ అవసరమైని ఇందుకు రూ.6లక్షలు అవుతాయని డాక్టర్లు చెప్పారు. అన్ని డబ్బులు పెట్టుకొనే స్థోమత తమకు లేదని ఎవ దైా దాతలు సహకరించి నాభర్త ప్రాణాలు కాపాడి పుణ్యం కట్టుకోవాలని భార్య మహా దేవి వేడుకుంటున్నది.

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

నారాయణపేట, నవంబర్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దివ్యాంగులకు రూ.6వేలు పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు కురుమెల్లి వెంకట్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్‌పీఆర్‌డీ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచినా ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పింఛన్లు పెంచకుండా కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఉద్యోగ నియామకాలలో శారీరక దివ్యాంగుల రోస్టర్ 10శాతం తగ్గించాలన్నారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు రూ.25వేల ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలన్నారు. వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల పింఛన్లు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 20 డిసెంబర్ 9 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్, జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ, ప్రధాన కార్యదర్శి కాశప్ప, కోశాధికారి బాబు, ఉపాధ్యక్షులు రంగయ్య, మల్లేశ్, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కురుమెల్లి వెంకట్

శాంతిభద్రతలు కాపాడాలి

మహ బూబ్‌నగర్, నవంబర్ 19 : శాంతి భద్రత నిర్వహణను పకడ్బం దీగా చేపట్టాలని జోగు ళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ అన్నారు. మంగళవారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీసు స్టేషన్‌ను డీఐజీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. కేసుల ప్రగతి సిబ్బంది పని తీరు, ప్రజలతో సంబం ధాలు, శాంతి భద్రతల నిర్వహణ వంటి అంశాలను ఆయన సమీక్షించారు. అనంతరం ఎస్పీ కార్యాలయం ముందు సాయుధ దళాల కార్యాలయం దస్త్రాలు, స్పెషల్ బ్రాంచ్, డీసీఆర్‌బీ, అడ్మినిస్ట్రేషన్ విభాగాలను తనిఖీ చేసి పలు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎస్పీ జానకి, అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్ కుమార్, డీఎస్పీ వెంక టేశ్వర్లు తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, నవంబర్ 19 : నారాయణపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో 2 సంవత్సరాల పారా మెడికల్ డిప్లొమా కోర్సులలో చేరేందుకు ఇంటర్ పాసైన విద్యార్థులు ఈనెల 21లోపు దర ఖాస్తు చేసు కోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. డయాలసిస్‌లో 30, ఈసీజీలో 30 సీట్లు ఉన్నాయన్నారు. దరఖాస్తు నమూనాను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి చేసిన దర ఖాస్తులను జిరాక్స్ సర్టిఫికెట్లతో అప్పక్‌పల్లిలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సమర్పించాలన్నారు. మిగతా వివరాలకు www.gmcnarayanpet.org, https://naray anpet.telangana.gov.in వెబ్‌సైట్‌లలో సంప్రదించాలన్నారు.

బీసీల రిజర్వేషన్లు పెంచాలి

నారాయణపేట, నవంబర్ 19 : బీసీ జనాభా ప్రాతిపదికన బీసీల రిజ ర్వేషన్లు పెంచాలని, పెరిగే రిజ ర్వేషన్లలో ముదిరాజుల జనా భాకు తగ్గట్టుగా వాటా ఇవ్వాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు, జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు కాంతకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గురులింగప్ప, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు వెంకటయ్య, కాకర్ల భీమయ్య, మారుతి తదితరులు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల స్వాధీనం

నారాయణపేట, నవంబర్ 19 : పట్టణంలోని ఎండీ యూసఫ్ కిరాణా షాపులో గుట్కా ప్యాకెట్లు అమ్ము తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లు పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై వెంక టేశ్వర్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, నవంబర్ 19 : మండలంలోని మీనిగోనిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త విజయకుమార్ రెడ్డి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరా బాద్ దవాఖానలో చికిత్స పొందు తున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్ వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట పీఏసీసీఎస్ చైర్మన్ దోకూర్ నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు భూత్పూర్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు

భూత్పూర్, నవంబర్19 : మాజీ మంత్రి హరీశ్‌రావు బుధవారం కురుమూర్తి ఆలయానికి వస్తున్న నేపథ్యంలో భూత్పూర్ పట్టణానికి కూడా వస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. ఆయన వెంట మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రానున్నట్లు పేర్కొన్నారు. మండలానికి మున్సిపాలిటీ చెందిన కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై స్వాగతం వారికి ఘన స్వాగతం పలకాలని కోరారు.

ఎల్లమ్మకు పూజలు చేసిన జడ్చర్ల చైర్‌పర్సన్

ఎల్లమ్మకు పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు

జడ్చర్ల, నవంబర్ 19 : జడ్చర్ల మున్సిపాలిటీలోని విద్యానగర్ కాల నీలోని రేణుకాఎల్లమ్మ ఆలయంలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలతా నర్సిములు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకమాసం పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో దీపోత్సవం నిర్వహించారు. అదేవిధంగా గణపతిపూజ, అభిషేకం, కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రేపు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల ఎంపికలు

మహ బూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 19 : జిల్లా కేంద్రంలోని మైదానంలో గురువారం రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలుర సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సాఫ్ట్ బాల్ సంఘం సెక్రటరీ సాదిక్‌అలీ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22 నుంచి 24వ తేదీవరకు మెదక్ జిల్లా మసాయిపేట్‌లో జరిగే 9వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీలో పాల్గొంటారని తెలిపారు. వివరాలకు 8897378248 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

రేపు రగ్బీ పోటీలకు ఎంపికలు

ఉమ్మడి మహబూ బ్‌గర్ జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్-14 బాల, బాలికల జట్టుకు రేపు గురువారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎపికలు నిర్వ హిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి మంగళవారం ప్రకటనలో తెలిపారు.అర్హులైన క్రీడాకారులు ఆధార్,బోనఫైడ్‌తో హాజరుకావాలన్నారు. వివరాలకు పీడీ నిరంజన్‌రావు 891919376835 నెంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

అనాథ శరణాలయానికి కర్ణాటక ఎంపీ విరాళం

మాగనూరు, నవంబర్ 19 : మండలంలోని నేరడగం మఠంలో నిర్మించబోయే అనాథ శర ణాలయానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన రాజసభ సభ్యుడు వీరేంద్రహెగ్డే రూ. 10 లక్షలు విరాళం ఇచ్చినట్లు పశ్చిమాద్రి విరక్తమఠం పంచమ సిద్ధలింగ మహాస్వామి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరడగం మఠంలో నిర్మించబోయే అనాథ శరణాలయానికి కోరిన వెంటనే రూ. పది లక్షలు అంద జేసిన ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మఠం అభివృద్ధికి సహకరించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయ క్‌ను ఆయన కోరారు.

ఘనంగా గురు గాయత్రి హోమం

సామూహిక గురుగాయత్రి హోమంలో పాల్గొన్న భక్తులు

నారాయణపేట టౌన్, నవంబర్ 19 : పట్టణంలోని సుభా ష్‌రోడ్డులో ఉన్న సద్గురు అవ ధూత నరసింహస్వామి 133వ ఆరాధ నోత్సవాల్లో భాగంగా మంగళవారం గురు గాయత్రి సామూ హిక హోమాన్ని వేద పండి తుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామివారికి సామూ హిక కుంకుమార్చన, నైవేద్యం, మహామంగళహారతి, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

నారాయణపేట, నవంబర్ 19 : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్లు శిల్ప, భారతితోపాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

24న భగవద్గీత శ్లోకాల పోటీలు

నారాయణపేట టౌన్, నవంబర్ 19 : గీత జయంతిని పురస్కరిం చకొని ఈనెల 24 ఆదివారం రోజు పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నట్లు వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షుడు నర్సిములు, ఉపాధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి ప్రవీణ్‌లు మంగళవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. పట్టణంతో పాటు మండలానికి చెందిన పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయాలి

నారాయణపేట టౌన్, నవంబర్ 19 : 0 నుంచి 5 ఏండ్లలోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేసేలా ప్రణా ళికలు రూపొందించి క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి ఆదేశించారు. మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లా స్థాయిలో వ్యాధి నిరోధక టీకా కార్యక్రమ బలోపేతం, పోలియో, మీజిల్స్ రుబెల్లా వ్యాధుల నిర్మూలనపై జిల్లాలోని వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంవో అజహర్, డీఐవో సాయిరాం, ప్రోగ్రాం అధికారి రాఘవేందర్, డీపీవో భిక్షపతి, ఎంపీహెచ్ఈవో గోవిందరాజు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.